కేశ సంపదకు

రీటా కుదుళ్లకు బలమునిచ్చి నిగనిగలాడు నిడుపాటి కురులను పెంచే అద్భుతమైన 'హెయిర్ టానిక్'. తలపెంట్రుకలు రాలుట, నెరయుట, చుండు, బట్టతల మొదలైన కురుల వ్యాధులకు రీటా అమోఘమైనది. మీరు కూడ నేటినుండియే రీటా వాడుడు.

రీటా
హెయిర్ టానిక్

ఉప్పు తేళయాలు



అదనపు ఆదాయం . అమూల్య శిక్షణ
గొప్ప హోదా . ఆరోగ్యకరమైన వినోదం
ఇవన్నీ మీ విక్రాంతి సమయంలోనే సిద్ధించగలవు.

18 మొదలు 35 సంవత్సరాల వయసుగల భారతీయ పౌరులందరూ ఈ సైన్యంలో చేరవచ్చు. మీరు గ్రామప్రాంతంలో నివసిస్తున్నట్లయితే, ఆ స్త్రీయ యూనిట్‌లో చేరవచ్చు. మీరు పట్టణంలో గాని, నగరంలో గాని నివసిస్తున్నప్పుడు, అక్కడ నగర యూనిట్ స్థాపితమైనట్లయితే, కాని లేదా మీ ప్రాంతంలోని ప్రాదేశిక్ రిక్రూటింగ్ ఆఫీసును, లేదా విశాఖపట్టణ ప్రాంతంలోని ప్రాదేశిక యూనిట్‌కు వ్రాయవచ్చు, లేదా మీరు అక్కడికి స్వయంగా వెళ్లి తెలుసుకోవచ్చును.

TERRITORIAL ARMY

టెరిటోరియల్ ఆర్మీ

A.C.225 TG

తాజ్‌మహాల్ బీడీలు

ఆంధ్రదేశమంతటను
అనేక సంవత్సరము
లుగ పేరొందినవి.

తయారుచేయువారు,—
M/s. సయద్ ఖాదర్
మద్రాసు-21.

కథాసౌరభం

హోటలు వ్యాపారం

శ్రీ పెనుమర్తి కామేశ్వరరావు

భోజనహోటలు పెట్టలని భూమయ్యకు, అలోచన బాగానే కలగలేదు. జిల్లా కోర్టులో ఉపాధ్యాయ వృత్తిలో నున్న భూమయ్య, భోజనహోటలు పెట్టడమేమిటన్న ఎవరైనా ఆశ్చర్యపడితే, అందులో చింత లేకపోలేదు. కోర్టు ఉపాధ్యాయవృత్తిలో అత్త సేవ్రూల్లోను, నిలకడగా పట్టుమని రెండు సంవత్సరాలుండలేదు. ఒకటే ట్రాన్స్‌ఫర్లు! దరిద్రరాలున్న ప్రాంతాలకూ, దియ్యం దొరకని పూళ్లకూ, నీళ్ళయిబ్బంది గ్రామాలకు పోయి, అతను కుటుంబంతో పడ్డ యిబ్బందులన్నన్ని కావు. సంపాదనేగాక, పిల్లాడికి తగు టూషన్లు పెట్టి శాబడికూడా, వైద్యుడికు ధారపోయుటలకి వచ్చింది. అతికాకు పెరయా, అతనిపట్ల దయా కాక్షిణ్యాలు వహించలేదు. జాజాటికి కృంగిపోతున్న అతని జీవితం పంగతి, రాజకీయ పార్టీలతో సరిసమత మాడుతున్న వారికే తుర్తమాకుంది! అసలతనికి తరుచు ట్రాన్స్‌ఫర్లు కావడానికి కారణం, అతను బ్రాహ్మణుడు కావడం-త్రి ప్రకోపంపంతులు గారిమీద భక్తి, విశ్వాసములు కలవాడు కావడం! ఉపాధ్యాయవృత్తిలో, చిత్తశాంతిని గోల్పోయి, అతనికైనా స్వతంత్రంగానయినా వ్యాపారం చేసుకుని, జీవయాత్ర చేయాలని నిశ్చయించుకున్నాడు. 'కాని ఏ వ్యాపారం పెడితానున్నా, అతనికి పెట్టుబడి కావాలి! పెట్టుబడి తగినపద్ధతి నిలవడిచ్చేమీలేదు రెండు కరాలు మూగానిపాలుల అమ్మితేగాని, పెట్టుబడికి డబ్బు దొరకదు.

పెట్టుబడిలో కిల్లీ దుకాణమైనా పరిపెట్టి, ఏదో ఒకపూరిలో నిలకడగా నుండి పోవాలని స్థిరసంకల్పం కల్గింది భూమయ్యకు. అతని భార్యకూడా, నలిజ్వరంతో పిల్లలూ, తాను బాధలు పడి, పడి భర్త ఉద్దేశ్యానికి ప్రోత్సాహ మిచ్చింది. కాని, ఉపాధ్యాయుడు గానున్న అతనికి, ఎరిగినవూళ్ళో కిల్లీ దుకాణం పెట్టడానికి మనస్కరించలేదు! స్వగ్రామానికి దూరంగానుండే, ఏ పెలూరు లోనో, తేళ, కాకినాడలోనో ఉండాలని భూమయ్య కాలాదన కలిగింది. కానిస్వగ్రామానికి దగ్గరలోనుంటే తిండికి గింజలు పొలములో పండినవి తెచ్చుకోవడానికి వీలుంటుంది; ఎటూ ఆలోచన తెగక బాధపడుతున్నాడు. అలాంటి సమయంలో అతని భావమరది ఒకరాడు దుటంయాపుగా అక్కడ నీ పిల్లల్ని చూచిపోడానికి వచ్చాడు. సుధ్యాన్నం భోజనాలయ్యాక భూమయ్య భావమరది వెంకటేశ్వరులతో ఇకనేనీ ఉపాధ్యాయ వృత్తి మానేస్తున్నాను. చూడు మీ అక్కయ్య, పిల్లలూ పలి జ్వరాలతో బాధపడి, పడి, క్షయినా మాత్రలు మింగి మింగి ఎలా కృంగిపోయారో! ఏదైనా స్వతంత్రంగా నుంచి వ్యాపారం పెట్టుకుని ఏదో ఒక పూరిలో తలరాయి చేసుకుని ఉండాలనుకుంటున్నాను!' అన్నాడు.

'తమ రోజుల్లో ఏవ్యాపారం పెట్టినా నష్టమేగాని లాభం లేదు. ఇంగ్లీషు మందుల దుకాణం పెట్టాలంటే లైసెన్సు కావాలి. కనీసం పదివేలయినా పెట్టుబడికి డబ్బు కావాలి. అదయితే - మళ్లీ ప్రపంచ యుద్ధం రాబోతున్నది కూడా - వేలకు వేలు లాభం వస్తుంది! అయితే ఆ వ్యాపారానికి చాలా అనుభవముండాలి' అన్నాడు వెంకటేశ్వర్లు.

'అంత పెట్టుబడికి నాదగ్గర ధనంలేదు. ఓ చిన్న కాఫీహోటలో తేళ కిల్లీ దుకాణమో పెడదామనుకుంటున్నాను. కాఫీ హోటలు పెట్టాలంటే పెట్టుబడి ఎంత అవుతుంది?' అన్నాడు భూమయ్య.

వెంకటేశ్వర్లు దేశాటనం చేసినవాడు. కొంతకాలం కాటకాలవాళ్ళతో తిరిగాడు. కొంతకాలం కాఫీ హోటలులో సర్వరుగా కూడా పనిచేశాడు కడపలో, కర్నూలులో, బళ్లారి, అనంతపురం మొదలైన గ్రామాలలో. అందుచేత కాఫీహోటలు వ్యాపారం గూర్చి అతనికి బాగా తెలుసు.

'కాఫీహోటలు, పెట్టాలంటే పెట్టుబడి ఏమీ అక్కరలేదు! అన్నాడు వెంకటేశ్వర్లు.

తన పదేళ్ల మాస్టరీ ఉద్యోగంలో నున్నదూ భూమయ్య తన సంసారాన్ని గూర్చి విసుగుపోయినందుకు విచార పడ్డాడు. పై ఉద్యోగులకు వంగి వంగి సలాములు పెట్టి బానిసబతుకు అడ్డమైన పనులూచేసి - జాతి ఫలితం - విదూరపు టూరులో ట్రాన్స్‌ఫర్ చేయబడి - జిల్లాబోర్డు అధ్యక్షుడు కాల్చే చుట్ట మూతిక్కొచ్చో, హెడ్ క్లర్కుగారి ఇంద్రజాలమో తెలియక - వెంటనే ఉన్న పూరును విడిచి బదిలీఅయిన ఊరుకు పోవడం - స్కూళ్లలో పిల్లబిల్లలు తుంటరితనం - చెంచీతో గోడలనో మూట్లాడటమే గాని - పెట్టు బడి లేక సంసారానికి అదిరి పోయి - హోటల్లో పర్వరుగా ప్రవేశించాడు. అతనికి ఉపయోగం అరిడ్రీ, పెనవట్టు - ఉప్మా మేళవించి తిని - కాఫీ (కాగితాలవాటు! అతని తెలివి తేటలవలన, గ్రామంలో ఒకహోటల్లో వెంటనే పని కుదిరింది. కాని తనబాగ కలిసి పెట్టలేదు హోటలుకు పాలవాళ్ళతో సంప్రదింపులూగా ప్రారంభించాడు. అతను చాకచక్యం, చొరవగలవాడు కావడం వలన ఓ పాలవాడు అతని ఆలోచనకు ప్రోత్సాహకరంగా మాట్లాడి రెండు వేలు కాగా పెట్టుబడి పెట్టడానికి ముగ్ధాడు.

'ఈ జార్జ వెంకటేశ్వర్లు పరలోకానికి చెప్పగానే ఆమె అర్థాన్యాయి కలతులేదు. తన అమ్మమ్మ తెలివి తేటలమీద నమ్మకంతో పాలవాడి దగ్గర పెట్టుబడి పెడితే వాడితేంలాభం? అన్నది పరలోకమ్మ.

వాడి పిల్లపాలన్నీ మనం కొని వాడికి డబ్బు సరిగ్గా చెలిస్తాం! కాస్త్రిండ దుకాణం తీసుకట్టు పెట్టుకుంటాడు. కాలేం కొలిపిక్కుకవా డనుకుంటున్నావేం?' అన్నాడు వెంకటేశ్వర్లు

'అలాగా! కాగా నీవుండి మరి హోటలు మీద పట్టుపడితే.. ?' అని ప్రశ్నించింది వనలతమ్మ

'కుదిరితే అని వ్యాపారం ప్రారంభించడం కోసం-మనం నష్టపడుతుందని అనుకోకూడదు ప్రతివొక్కడూ వ్యాపారం పెట్టడం లాభిం తీద్దామనే కదా! నష్టంవస్తుందన్న నమ్మకం ముందేవుంటే, ఎవడూ ఏ వ్యాపారమూ చేయడు' అన్నాడు వెంకటేశ్వర్లు, తన కున్న ప్రపంచజ్ఞానంతో.

'కొంచెం మేలెందుకని పాలెంతప్రకారం పరలతమ్మ కిలో పాలు పెట్టి పోయి ఇంకా. ఆ పెనుకడా హోటలు

వ్యాపారం లాభకరమని తోచింది. తామున్నదా కంటున్న బజారులో ఒక హోటలయితే మనకి కాపురముంటున్నాడు. ఆయనభార్యకు వంటినిండాదానగలు! విలువైన చీరెలు! ఆమె ఆ పిల్లలోనున్న స్త్రీలందరిలో భాగ్యవంతురాలుగా కన్పిస్తుంది! ఆమెభర్త తనభార్యని పోషించడమే గాక ఓ ఉంపుడుగత్తెని కూడా పోషిస్తున్నాడట. ఆ వార్తకు దాకా కట్టించాడట. పరలతమ్మ హోటలువ్యాపారం చాలా మంచిదని గ్రహించింది.

3

భూమయ్య ఎరగంపాలం . కాట్టుపెట్టి పెయ్యి రూపాయలు తెచ్చాడు వెంకటేశ్వర్లు భూమయ్యనీ పాలవాడు కోటయ్యనీ పనమ్మడే పరచి, 8, వేల రూపాయలతోముందు హోటలుకావలసిన బల్లలు,కుర్చీలు, పాత్రసామాను కొనడానికి ప్లానులు సిద్ధం చేశాడు.

'ఈ డబ్బంతా పెట్టి బల్లలు, కుర్చీలు, పాత్రలుకొంటే- ఇంకడబ్బేదీ వస్తువులుకొనడానికి ?' అన్నాడుభూమయ్య ఆందోళనతో'

'ఉప్పు, మిరపకాయ, చింతపండు, కాఫీపొడి,ప్రతిదీ అరువు తేవడం-సాయంత్రం అమ్మకంవంచి డబ్బు చెల్లించడం! అందరు చెపేదీఅదే - ఇంకా పెట్టుబడికావలిస్తే మన కోటయ్యేలేదూ ? కాదా! మనవు చూస్తూ వుంటు; నేనన్నీ ఏర్పాటు చేస్తాను. ఒకనెల లోపే ఏర్పాట్లన్నీ పూర్తిఅవుతాయి. నీవిలోపుగ్రామంలో నీపరిచున్నవారందరికీ, మనవు పెట్టబోయే హోటలుగూర్చి ప్రచారంచేస్తూ వుండు హోటలుకిల్లు అద్దెకు దొరకాలి. కాలా పనుంది!' అన్నాడు వెంకటేశ్వర్లు.

కాఫీహోటలువ్యాపారం బాదంకంటేదమా అనుమానంతగిలింది భూమయ్యకు. కాని, మళ్ళ మనలో ధైర్యంతహిచాడు. ఏదో విధంగా కష్టమో, సుఖమో- ఓవ్యాపారంలో ప్రవేశిద్దామని!

వెంకటేశ్వర్లు, పాలవాడు కోటయ్య చక చక ఏర్పాట్లు చేయసాగారు. పెద్దకొట్టు నెలకు 70 రూపాయిలఅద్దెకు మాట్లాడి. అందులో కుర్చీలు బల్లలు తెచ్చి వేశారు; పాత్ర సామగ్రి కొన్నారు. ప్రియంగా పుచ్చుకొన్నారు. ఆహ్వానాలు అచ్చు కొట్టించారు. వెంకటేశ్వర్లు తానెరిగున్న పనివాళ్లను మాట్లాడాడు అన్నిఏర్పాట్లు ఓ నెలలో అల్లా పూర్తయినవి ఇక ప్రారంభోత్సవం మాత్రం జరగవలసియుంది. 'తల్లగాయితెఫ్ బ్రాహ్మణ భోజన అండ్ కాఫీహోటల్' అని పెద్ద బోర్డు వ్రాయించడంకూడా జరిగింది. ఉపాధ్యాయుడుగా భూమయ్య దీనంగా నుండే వాడు, భావమరది వెంకటేశ్వర్లు మాస్టరుగా గోల్డుస్టేర్ సిగిరెట్లు కాల్చడం-కబుర్లు పడడం-తనజీవితంలో, తనకాక స్థానంలభించిన ఆత్మగౌరవంతో కన్పించసాగాడు.

'బావా! మన హోటలుకన్నీ అమరినయి కాని ఇంకొకటికావాలి!' అన్నాడు వెంకటేశ్వర్లు.

'ఏమిటది? చెప్పు-కొందాం!' అన్నాడు భూమయ్య ఉత్సాహంతో,

'ఒక రేడియోకావాలి: అది లేక కాఫీ హోటల్ వ్యాపారం సాగదు కోటయ్య రెండు వేలు-నీ పెయ్యి ఖర్చయినవి. ఇంకో అయిదువందలు నీవు తెస్తే-మనకు రేడియో కూడా అమరుతుంది!' అన్నాడు వెంకటేశ్వర్లు.

'ఆ అయిదువందలు కూడా కోటయ్యే పట్టుకరమ్మను: లేదా ఇంకో పాలవాడ్ని కనిపెట్టి, నాచల్ ఇంకా పెట్టుబడి పెట్టడానికి పాత్రుడుకాదు!' అన్నాడు భూమయ్య నిక్కచ్చిగా.

భూమయ్య అలామాట్లాడటంవలన వెంకటేశ్వర్లుకు నిరుత్సాహంకలిగింది. కాని తాను ప్రారంభించినపని పాడిచేయడంలో అతనికి పటుదలయుంది. అందువల్ల అతను కోటయ్యను బతిమాలి, మరో అయిదువందలు తెప్పించి, ఒక రేడియో-ఒక రౌండ్ స్టవ్వు కొన్నాడు! హోటలు ప్రారంభోత్సవం వైభవోపేతంగా జరిగింది. ఆ ప్రారంభోత్సవంలో భూమయ్య పిల్లలందరితో పాల్గొని-కాస్త పనులుచేసే టేబిల్ మీదుండు ప్రత్యేకంగా- ఉన్నతంగా నుండే కుర్చీలో కూర్చొని-ఆహ్వానింపబడిన అతిథులందరిని గౌరవంగా పలకరించాడు. మొదటికాదు, సాయంత్రం అయిదుగంటల వేళ

ఆ మరుసాడు నుంచి ధనార్జన-కాస్త టేబిల్‌కు దగ్గరగోడకు లక్ష్మీదేవి ఫోటో తగిలించబడింది. అక్కడ నిత్యదీపారాధన ఏర్పాటయింది. మొదటి కాటి కంటే భూమయ్యకు వ్యాపారంపూర్తి భయంగానుంది: చేసిన ఇడ్డెనులు మిగిలితే-బాటేలల్ల ఎమమనీ-అట్ట పిండిమిగిలితే, పమమనీ, భోజన హోటలులో అన్నం మిగిలితే పట్టమనీ లోలోపల భయపడసాగాడు. దానికి తగినట్లుగా ఓ నాడు పేరం చాలా నీరసంగానుంది.

వెంకటేశ్వర్లుకూడా నెలకు 60 రూపాయిల జీతంమీద హోటల్లోపనిచేయసాగాడు. అతనే హోటలు యజమాని అన్నంత శ్రద్ధగా పనిచేస్తున్నాడు. అమాయకుడైన భూమయ్య ఆందోళనతో-

'ఏమోయ్! వెంకటేశ్వర్లూ! పేరం యివాళ డల్ గావుంది: ఇడ్డెనులు మిగిలిపోతే అందువల్ల నష్టంకాదూ మరి!' అని ప్రశ్నించాడు తమాషాగా

'బావా! నీకేం భయపడకు. అలా మిగిలిపోతే- ఆ యిడ్డెనులు సుధ్యాన్నం తెల్ల పిండి నీళ్ళలో పాత్రలోంచి దానిలో ఆ యిడ్డెనులుంచితే- అవి అప్పటికేవుండిన యిడ్డెనలాగుంటాయి. అవి వేడియిడ్డెనులు- సుధ్యాన్నం అరగంటలో ఖర్చయిపోతాయి. ఇంకా మిగిలితే- మన ఏనాడాళ్లు తినేస్తారు.' అన్నాడు వెంకటేశ్వర్లు

తిండికి, పిండి కంటలకు మొగంవాచిన భూమయ్య, అతనిభార్యాపిల్లలు ప్రతిపూటా నుమ్మగా టిఫిన్లు రక రకాలవి తినసాగారు హోటలో పనిచేసే సర్వర్లు ఉదయం ఒక్కొక్కడు రూ॥ ॥ టిఫిన్ తింటున్నాడు పైగా భోజనంలో సర్వర్లందరూ తోడు పెట్టిన పెరుగు వేసుకుంటున్నారు

ఓనాడురాత్రి భూమయ్య బావమరిది పడిగాడు 'ఏమిటీపద్ధతి? సర్వర్లు ఎంతెంత తింటున్నారో మరు గమనించావూ? పైగా వాళ్ళకు తోడుపెట్టిన పెరుగా?—ఇలా అయితే మనకు లాభమేం వస్తుంది?'

'బావా! అలా మాట్లాడటం తప్పు అన్ని హోటళ్లలోనూ యింతే..! మన సర్వర్లు పడిఅన్నం తింటారు, దబ్బిచ్చి జొక్కట్లు కొన్నవాళ్లకు పద్దెన్నం పడిఅన్నంలో కలిపి పెడతాం మిగిలినఅన్నం పారేస్తాను? విద్యుం ఎంతో ప్రియంగానున్నాయి. ఈ పద్ధతి మన యొక్కళ్లేకాదు చేసేది! అంతా యింతే! మధ్యాన్నం పులుసూ కూరా మిగులుతుందనుకో- వాటిని మరల పొయ్యి మీద పెట్టి- కొత్తగా పులుసుముక్కలు వేసి గిన్నెలోవండి పులుసులోపడేస్తే- ఆ పులుసు కొత్తగా వండిందనుకుంటారు ప్రజలు. ఒక్క వస్తువు పారేయబడదు. అట్టపిండిమిగిలితే మర్నాడు అట్ల పిండిలో కలుపుతాం! లేదా పల్లెటూరివాళ్ళకు పులిసినపిండిఅట్లువేస్తాం! తెలిసిందా? ఈ రహస్యాలన్నీ తెలుసుకుంటేనే వ్యాపారం!'

అన్నాడు వెంకటేశ్వర్లు.

'ఇలా చేయడం పాపంకాదూ?' అన్నాడు భూమయ్య పాపభీతితో

'పాపం పుణ్యం అని ఆలోచిస్తే మనకు నెత్తినగుడ్డేసుకు పోవాల్సిందే! భోజనంలో పిడ్డించే చేయిలో పీపెడు బాల్డాకు వేసి కారేరు పన్న కాచిన నేయి కలిపితే-అసలు మంచి నేయి వాసన కొడుతుంది అదే యిడ్డెన మీద్దమంచి నేయి అని చెప్పి వేస్తాం! పిండి వంటలన్నీ డాల్డాతోనే చేయడం- బోర్డు మీద 'ఇచ్చట' అన్ని పదార్థములు పన్న కాచిన నేయితో తియారు చేయబడు! అని వ్రాశి పారవేశాడు. మనిషిపాలిటీ ఆరోగ్యకాంక్షవారు తణిఖీకివస్తే-వాళ్ళను బాగా గౌరవించి పంపుతుండాలి వాళ్లు తిన్న టిఫిన్‌కు డబ్బులీసుకోకూడదు, తెలిసిందా?' అన్నాడువెంకటేశ్వర్లు భూమయ్యకు వ్యాపారపాఠాలు, రహస్యాలు నేర్పుతూ భూమయ్య చాలా ఆశ్చర్యంలో మునిగిపోయాడు

భూమయ్య అదృష్టంవల్ల హోటలుకు వేరంబాగా విజృంభించింది అరుమాసాలలో ఖర్చులు పోను వెయ్యిరూపాయిలు లాభం వచ్చింది. భూమయ్య ఆ వెయ్యిరూపాయిలతో తను పాలం కౌలుకుపెట్టి తెచ్చిబాకీ తీర్చాడు. వ్యాపారం బాగా సాగుతుండడం గమనించి వెంకటేశ్వర్లు బావ-అక్కవద్ద సెలవు గైకొని వెళ్లిపోయాడు. భూమయ్య వ్యాపారమంతా తానే స్వయంగా చూచుకుంటున్నాడు. హోటల్లో భోజనానికి, కాఫీకి తనతో పనిచేసిన ఉపాధ్యాయులు చెంతకో వస్తున్నారు. ఒక రోజున జిల్లాబోర్డు అధ్యక్షుడే భోజనానికి వచ్చి-కాస్త టేబిల్ వద్దనున్న భూమయ్యని చూడకుండా- అయిదురూపాయిల కాగితం టేబిల్ మీద పడేసి తినకూ, తినన్నేహితులిద్దరికీ మూడు టిక్కెట్లు యిమ్మన్నాడు. భూమయ్యకు పరిచితుడైన వ్యక్తికావడము వలన గౌరవంగా కుర్చీలోనుంచి లేచినిలబడి 'అయ్యా! ప్రెసిడెంటుగారూ! నమస్కారాలు!' అన్నాడు. ప్రెసిడెంటు టిక్కట్లు, చిల్లరతీసుకుంటూ భూమయ్యని చూచి ఆశ్చర్యంతో మూతగా ద్యోగం మానేసి, కాఫీ హోటల్లో గుమాస్తాగా చేరావా భూమయ్యా!' అని ప్రశ్నించాడు.

'కేవ హోటలు నా స్వంతమండి ఉపాధ్యాయ వృత్తిలో విసుగుపుట్టింది: తమవంటి మహాపురుషుల సన్నిధి గ్రామ గ్రామానికి విశాల హృదయంతో బదిలీచేయడంవల్ల - జీతం-కుటుంబంలో అందరికీ తోగా లేకుండా అయి-అన్నివిధాలా కృంగిపోయి-యీ వ్యాపారం పెట్టుకుని జీవిస్తున్నాను. మీవంటి పెద్దల దయవల్ల, జాపని కాస్త కాగానే వుండి!' అన్నాడు భూమయ్య.

ప్రెసిడెంటు లోలోపల అసహనాన్ని నిగ్రహించి, ఓ చిరునవ్వు నవ్వాడు: స్నేహితులతో భోజనాలలోకి పోయాడు. భూమయ్యకూడా వారివెంటవెళ్లి అక్కడ పడ్డించే సర్వగతో-'ప్రెసిడెంటుగారికి జాగ్రత్తగా అన్నీ అడిగిఅడిగి వేయి, నుంచిపెడుతుపోయి. వారు బాయజగానే ఒకప్పుడు!' అని చెప్పి వంటశాలలోకి వెళ్లి ఆ సర్వగతో నే- 'ముంగు పేడన్నం పెట్టు రెండోసారి రాత్రిన్నం-పద్దన్నం పెట్టు! వాడు ప్రెసిడెంటు గర్వంతో నన్నెంత బాధపెట్టడో వాడు తెలుసు!' అని చెప్పాడు రహస్యంగా

భూమయ్య. భోజనంచేసి వస్తూ ప్రెసిడెంటు కాస్త దగ్గరకొచ్చి-'నీ హోటల్లో పద్దన్నం తినిపోతున్నాం! నీమీదనున్న అభిమానంవల్ల ఏదో కాలుకు మెతుకు అయిస్తుంతో తిన్నాం! నీవు సర్వరుతో అన్నివిధాలచెబితే వాడు మాకు చాలా కష్టం చేసేలాగున ప్రవర్తించాడు!' అన్నాడు.

భూమయ్య ఆ సర్వరును పిలిచి ప్రెసిడెంటుగారి తృప్తికోసం వాడ్ని కోప్పడ్డాడు. ప్రెసిడెంటు వెళ్లిపోగానే-భూమయ్య వంటశాలలోకి వెళ్లి 'ఆ ప్రెసిడెంటుకి బాగా కాస్తి చేసినందుకు నీవి అర్థరూపాయిలీసుకో!' అని ఆ సర్వరు చేతిలో పెట్టాడు.

మందులు ఉచితం

నపుంసకత్వ, జననేంద్రియ దౌర్బల్యాదులకు పోగవరికుడు 0-8-0. మందు ఉచితం. వివరములకు పోస్టు ద్వారా సంపూర్ణ రు 2/- లు పంపితే గాక పొవడం ఉచితం. నంబర్ అండ్ కో 373 ఎస్సనేడ్, మద్రాసు

(హైకోర్టు యెదురుగా)

చంద్రిక

ఔషధయుక్తమైన
సబ్బు

కురుపు చర్మవ్యాధులు
తామర
కురుపులు
చుండు
ఎగ్జిమా
మొటిమలు
మొదలగునవి.



సిద్ధవైద్యాశ్రమం
ఇంజాల్లపాడు

ఆంధ్ర దత్తమండలములకు ఏజంటు:
పి. జి. ఎస్. బాను,
పో॥ బా॥ నం 519. మద్రాసు 8.

BUREN
WORLD FAMOUS
PHOENIX
Watches



అన్నివిధముల వైనైనా 2 సం॥ గ్యారంటీ 20 మైక్రాన్సు గోల్డు ప్లేట్ బ్యాక్ 17 జువెల్స్ వైట్ సిల్వర్ డయల్, కాన్యు వైన మూమెంటు గలవి

నెం 2655 .... రూ 112
నెం 2661 .... రూ 100

ఇండియాలో ఎక్కడైనను దొరకక ఉచితము.

PHOENIX WATCH Co.
169, HORNBY ROAD, BOMBAY-1.
Branch
129 RADHA BAZAR ST CALCUTTA